ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100 పేజీలు : 10+4 వెల : 6.50



లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్ 5లో
మణిపూర్‌లో మెరుగు పడుతున్న పరిస్థితి


## కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?



### ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు



**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్ ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి ≫2

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్ట్రాట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్‌నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

## పోలింగ్ ప్రశాంతం

### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి

### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం

### 23 మందిపై కేసులు నమోదు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతా దళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీపార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్ పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గచూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్ నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లుఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో ≫2



బుధవారం హైదరాబాద్‌లో ఓ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

## మొదలైన ఎంసెట్..

### అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష

### 91.5 శాతం హాజరు

### 12 నుంచి 14 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఆతెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. బుధవారం అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను కొనసాగించారు. నేడు(గురువారం) కూడా పరీక్ష కొనసాగనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,15,292 మందిదరఖాస్తు చేసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 91.33శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌లో 92.26 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ≫2

## 88.53%

### టెన్త్‌లో బాలికలే టాప్

### బాలురు 84.68%.. మొత్తం 86.6% ఉత్తీర్ణత

### జూన్ 14 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

### ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

### ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత



బుధవారం హైదరాబాద్‌లో టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న విద్యా మంత్రి సబిత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లోనూ బాలికలే టాప్‌లో నిలిచారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్‌సీఈఆర్‌టీలో బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,84,370 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2621 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 30వేల మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 18 కేంద్రాల్లో 25వేల మందితో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షల ప్రారంభంలో రెండు సంఘటనలు జరిగినప్పటికీ విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు. కరోనా నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించిన టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉతీర్ణత సాధించారని తెలిపారు. రాష్ట్రంలో 86.60 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బాలికలు 88.53 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ≫2

13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత 2లో



బుధవారం హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశానికి హాజరైన అధికారులు

## ఇక కేంద్రం వంతు!

### తెలంగాణ, ఏపి నీటి వాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్స్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. ఛైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్, ఏపీ జలవ నరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్,ఉద్యోగులు,సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3 నెలలలోపు పూర్తి చేసి,వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఏవైనా ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ≫2

## మరో ఉగ్రవాది అరెస్టు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ తరహాలో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు కుట్రలు పన్నిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాదిని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌ ంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీంతో హైదరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఆరుగురు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మంగళవారం నా డు ఇదే హెచ్‌యుటి సంస్థకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు అరెస్టవడం తెలిసిందే. ఇందులో నగరంలోని ఓ బడా రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్‌ఓడి గా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వుండడం విదితమే. వీరి వద్ద నుంచి ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి జప్తు చేయగా, అనంతరం వీరిని మధ్యప్రదేశ్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా మంగళవారం నాడు తప్పించుకున్న సల్మాన్‌ను బుధవారం నాడు శివార్లలోని జవహర్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇతని వద్ద కూడా జీహాది సాహిత్యంతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. ఇతడిని కూడా వెటనే భోపాల్‌కు తరలించారు. కాగా పోలీసులు అరెస్టు చేసిన సల్మాన్ ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వాడుగా తేలింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు కుటుంబంతో వలసవచ్చిన ఇతను జ వహర్‌నగర్‌లో వుండసాగాడు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసిన తన భర్త సల్మాన్ అమాయకుడని అతని భార్య మీడియాతో వాపోయింది. తన భర్తకు ఎలాంటి ఉగ్ర వాద సంస్థతో సంబంధాలు లేవని ఆమె వెల్లడించింది.

## 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

### అరెస్టయిన వారికి షెల్టర్ ఇచ్చింది ఒవైసియే!

### కెసిఆర్‌కు దమ్ముంటే ఒఆర్ఆర్ లీజుపై సిబిఐ విచారణ జరిపించాలి:

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్



**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం ఉగ్రవాదులకు షెల్టర్ జోన్‌గా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబులపైనే హైదరాబాద్ ప్రజలు నివసిస్తున్నారని, ఎప్పుడు ఏం జరుగుతందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎంఐఎం పార్టీ ఉగ్రవాదలుకు ఆశ్రయం ఇస్తుందన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యాదర్శి ఎస్.ప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, సిహెచ్ విఠల్, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. మంగళవారం అరెస్టు అయిన హిజ్బు ఉత్ తహరీర్ సంస్థ ఉగ్రవాదులు దొరికారని, ఈ సంస్థ ఐసిఎస్ కన్నా ప్రమాదకరంగా మారిందన్నారు. రసాయన, జీవ ఆయుధాలతో దాడులు చేస్తూ భయోత్పాతం సృష్టిస్తున్న సంస్థ అన్నారు. ఒంటరిగానే ఎవరిపైనే దాడులు చేసి కలకసం సృష్టిస్తున్న సంస్థ ఇది. ఇలాంటి ప్రమాదకరమైన సంస్థకు హైదరాబాద్ షెల్టర్ జోన్‌గా మారడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తాము అనేక సందర్భాలలో పాతబస్తీలో రోహింగ్యాలకు షెల్టర్ జోన్‌గా మారిందని, మేం అనేక సందర్భాల్లో చెబుతూనే ఉన్నామన్నారు. అది ఈ రోజు నిజమైందన్నారు.
2016 జూలైలో ఐసిఎస్ ఉగ్రవాదులను అరెస్టు చేసిన సమయంలో ఓవైసి మాట్లాడుతూ వాళ్లకు బెయిల్ ఇప్పిస్తా, వాళ్ల తరుపున న్యాయ పోరాటం చేస్తానని అధికారికంగా ప్రకటించారన్నారు. ఆ రోజు బెయిల్ ఇప్పిస్తానన్న వ్యక్తే ఈ రోజు మెడికల్ కళాశాలలో ఉద్యోగమించి పెంచి పోషిస్తున్నాడన్నారు. జిహెచ్‌ఎంసిఎన్నికల సమయంలో తాను రోహింగ్యాలపై సర్జికల్ స్ట్రయిక్ చేస్తామంటే చాలా మంది మొరిగారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ఓట్లు పొందడానికి జిమ్మిక్కు చేస్తున్నారే తప్ప అలాంటిదేమి లేదని ట్విట్టర్ టిల్లు, ఓవైసి సోదరులు ఆనాడు మాట్లాడారు. ఐసిస్ ఉగ్రవాదులకు బెయిల్ ఇప్పిస్తానన్న ఓవైసి ఎట్లాండి వాడో ఆలోచించాలన్నారు. గతంలో ఐబి అధికారి అంకిత్ శర్మను 52 సార్లు పొడిచిన ఉగ్రవాదికి హైదరాబాద్‌లో షెల్టర్ ఇచ్చారన్నారు. పిఎస్‌ఐకి షెల్టర్ జోన్ ఎంఐఎం పార్టీ అన్నారు. రాజకీయాల కోసం ఎంఐఎ పార్టీ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుంటే ఓట్ల కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన పౌరులు వీసా గడువు ముగిసినా హైదరాబాద్‌లోనే మకాం వేసి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమానం ఉందన్నారు. నాడు డిప్యూటీ సిఎంగా, నేడు హోంమంత్రిగా ఉన్న వ్యక్తే రోహింగ్యాల కార్యక్రమాల వెల్లారన్నారు. వాళ్లకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇపిస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో దాదాపు 500 మందికిపైగా రిటైర్డ్ అయిన వాళ్లకు సలహాదారులుగా నియమించి వెయ్యికోట్ల ప్రజల సొమ్మును పంచిపెడుతున్నారన్నారు. ఇక్కడి ఉద్యోగాలను తీసుకుపోయి మహారాష్ట్రకు అప్పగిస్తున్నాడని, ఇక్కడి పైసలు తీసుకెళ్లి పంజాబ్ రైతులకు ఇస్తున్నాడన్నారు. ఇక పంచాయతీ సెక్రటరీల సమ్మెకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. వాళ్లది న్యాయబద్ధమైన డిమాండ్ అన్నారు. ప్రభుత్వం బెదిరించినా అదరకుండా ఉద్యమం చేస్తున్న వాళ్లకు హాట్సాఫ్ అన్నారు. మీకు ఏ ఆపదొచ్చినా బిజెపిగా అండగా ఉంటుందన్నారు.జూనియర్ పంచయతీ ≫2

## సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

### ఉపాధి అవకాశాలు పెంచుతాం: రేవంత్



**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ సభ విజయవంతం అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలను ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి అసెంబ్లీకి ఒక ఐటిఐ కాలేజీ, ప్రతి పార్లమెంటుకు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో సిపిఎస్‌లను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓబిసి, మహిళలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు డిక్లరేషన్ ఉంటుందన్నారు. సెప్టెంబరు 17వ తేదిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని, అధికారంలోకి రాగానే సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓబిసి జనగణన నిర్వహిస్తామన్నారు. రాజకీయ స్వార్థం కోసమే సమగ్ర సర్వేను కెసిఆర్ బయటపెట్టలేదన్నారు. సమగ్ర సర్వేను కెసిఆర్ ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారన్నారు. కెసిఆర్ బిజెపి కోసం కర్నాటక ఎన్నికలలో పనిచేసారన్నారు. జెడిఎస్ కోసం కర్నాటకలో ఎంఐఎంను కెసిఆర్ నియంత్రన చేశారని, అక్కడ అసదుద్దిన్ ఓవైసి ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. కర్నాటకలో హంగ్ వస్తే బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చే విధంగా కెసిఆర్ వ్యూహ రచణ చేశారని, ఎంఐఎం ఓట్లు చీలిస్తే జెడిఎస్‌కు నష్టం జరుగుతుందని కెసిఆర్ భావించారన్నారు. కర్నాటక ఎన్నికలలో కెసిఆర్ వ్యూహాత్మక మౌనం పాటించారన్నారు. జెడిఎస్ కోసం డబ్బులు ఖర్చు చేశారన్నారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలనిన సాధ్యమవుతాయన్నారు. బడ్జెట్ అమలులో కెసిఆర్ ప్రాధాన్యత వేరు, కాంగ్రెస్ ప్రాధాన్యత వేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ≫2

## ఆగని 'పంచాయతి' సమ్మె

### ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులసమ్మె యధావిధిగా బుధవారం సైతం కొనసాగింది. మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది, సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని విధుల నుంచి తొలగిస్తామంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను, అల్టిమేటాన్ని వారు పట్టించుకోలేదు. యధావిధంగా సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. తమ డిమాండ్‌లను పరిష్కరించే వరకు తగ్గేది లేదంటూ సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసిప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరాఅంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్ధీకరణకు సంబందించి 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్ధీకరణ అంటూ ≫2



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న సిఎం బొమ్మై, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జోషి, మాజీ సిఎంలు యెడ్యూరప్ప, షెట్టర్, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు, శివకుమార్

# పోలింగ్ ప్రశాంతం

≫ వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. చివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184 మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువ ఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివ ఇసదానంద గౌడ, కాంగ్రెస్ వైపునుంచి మాజీ సిఎం సిద్ధరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్ధరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా విడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చిఇంది. చిట్టాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటుచేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ విడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది. కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు. కొన్ని చోట్ల మధ్యాహ్నం మూడు గంటలు దాటేసరికి 52.03శాతం పోలింగ్‌నమోదయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**ఎన్నికల అధికారిపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మాసాబినాలా గ్రామంలో ఎన్నికల విదులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదుచేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్టన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని, మరో మూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలో నిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు. బళ్లారి జిల్లాలోని సంజీవరాయనకోటే వద్ద కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు తీవ్రస్థాయి ఘర్షణకు దిగితే పోలీసులు చెల్లాచెదురుచేసారు.

## ఎపిలో ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్ మంచి కబురు తెలిపారు. సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లుగానే జిల్లా హెడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు (హెచ్‌ఆర్‌ఏ)ను పెంచారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లు పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి, భీమవరం, నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్‌ఆర్‌ఏ వర్తింపచేయనున్నారు. పెంచి హెచ్‌ఆర్‌ఏ ఇకపై 16శాతం ఉంటుంది. ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు. గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు. అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది. ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి. తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

## కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?

≫ రెండోస్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

## 13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు కూడా వచ్చాయి. అయితే జీరో ఉత్తీర్ణత పాఠశాలలు ఇటు ప్రభుత్వంతోపాటు.. అటు ప్రైవేటులోనూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జీరో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మొత్తం 25 ఉన్నాయి. వాటిలో 13 ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 3ఎయిడెడ్ స్కూల్స్.. 13ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 9 జిల్లా పరిషత్ స్కూల్స్ ఉన్నాయి. ఇక 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 2793 ఉన్నాయి. వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 16, ఆశ్రమ పాఠశాలలు 38, బీసీ గురుకులాల్లో 89, కేజీబీవీల్లో 91, మోడల్ స్కూల్స్‌లో 38, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 21, మైనారిటీ గురుకులాల్లో 55, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 73, గిరిజన గురుకులాల్లో 24, ప్రైవేటు స్కూల్స్‌లో 1410, ప్రభుత్వ పాఠశాలలు 23, జిల్లా పరిషత్ పాఠశాలలు 915 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత:** మీడియం వారిగా చూస్తే తెలుగు– 72.58 శాతం, ఇంగ్లీష్ – 90.50 శాతం, ఉర్దూ – 73.45 శాతం, ఇతర మీడియాల వారు 94.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**సబ్జెక్టుల వారీగా:** సబ్జెక్టుల వారీగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ –98.17 శాతం, సెకండ్‌లాంగ్వేజ్ –99.70 శాతం, థర్డ్‌లాంగ్వేజ్ – 98.45 శాతం, గణితం – 91.65 శాతం, జనరల్ సైన్స్– 93.91 శాతం, సోషల్ స్టడీస్ – 98.83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# బాలికలే టాప్

≫ ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,458 పాఠశాలల నుంచి 5,04,398 మంది దరఖాస్తు చేసుకున్నారని.. వారిలో 4,91,862 మంది హాజరయ్యారని మంత్రి తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,84,370 మంది ఉండగా.. వారిలో 4,19,460 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికలు 88.53 శాతం మంది.. బాలురు 84.68 శాతం మంది పాసైనట్టు తెలిపారు.

ప్రైవేటు విద్యార్థులు 7492 మంది హాజరు కాగా వారిలో 3335 మంది ఉత్తీర్ణత సాధించారని.. వీరిలో బాలికలు 47.73 శాతం కాగా.. బాలురు 43.06 శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 2793 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 25 స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. సిద్ధిపేట జిల్లా రెండో స్థానంలో ఉంది. వికారాబాద్ చివరి స్థానంలో ఉందన్నారు.

**ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు కలచి వేస్తున్నాయి: మంత్రి సబిత**

ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వార్తలను చూస్తుంటే మనసు కలచి వేస్తోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి గద్గద స్వరంతో చెప్పారు. తొందరపడి అటువంటి నిర్ణయం తీసుకోవద్దని పిల్లలకు సూచించారు. భవిష్యత్ చాలా ఉందని.. ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు మిమ్మల్ని కని, పెంచి, ఇంత పెద్దచేసిన మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించుకోవాలని మంత్రి సూచించారు. టెన్త్‌లో ఫెయిలైన విద్యార్థులను గుర్తించి వెంటనే వారిని అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకుతోడుగా ఉండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా వారిని తయారు చేయాలని మంత్రి సబిత సూచించారు. ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా గురుకుల స్థాయికి తీసుకుని వెళ్లేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మంత్రి సబిత సూచించారు.

# ఇక కేంద్రం వంతు!

≫ తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్ఎల్‌బీసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగం వాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు.

బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

≫ అవినీతిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఫర్ ఇంటర్నేషనల్ పాలసీ తీసుకుని వస్తామన్నారు. ప్రభుత్వ కాలం ఉన్నది ఆరు నెలలు, సోమేష్‌కుమార్‌ను కెసిఆర్ మూడు సంవత్సరాలు ఎలా నియమిస్తారనిన ప్రశ్నించారు. సలహాదారుకు కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. 15శాతం మించి కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్**

## మొదలైన ఎంసెట్..

≫ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఒక కేంద్రంలో పరిశీలించారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును తీసుకున్నారు. కొన్ని చోట్ల నిమిషం ఆలస్యంతో విద్యార్థులు రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించకపోవడంతో.. ఏడ్చుకుంటూ వెనుతిరిగారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను నేడు కూడా కొనసాగించనున్నట్టు ఎంసెట్–2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఆలస్యం కాకుండా త్వరగా పరీక్ష కేంద్రాలకు వచ్చేలా చూసుకోవాలన్నారు.

## 'పంచాయతి' సమ్మె

≫ ప్రకటిస్తుంది. తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 సప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట 3సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేడాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్ధీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేడాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్ధీకరణ చేయాలని సమ్మెకు దిగారు. అయితే తమను క్రమబద్ధీకరణ చేసే వరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

## 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

≫ కార్యదర్శులంతా కష్టపడి పరీక్ష రాసి ఉద్యోగం తెచ్చుకున్నారన్నారు. న్యాయబద్దమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కరీంగనర్ పోలీసు కమిషనర్ సమ్మె చేస్తుంటే పోలీసులు బెదిరిస్తున్నారన్నారు. టెంట్ వేయనీయకుండా అరెస్టు చేస్తాం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, సిపి సంగతి చూస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చేసి పోరాటాలను మరవద్దన్నారు.

ఓఆర్ఆర్ 30 సంవత్సరాల లీజుపై అవినీతి లేదు, సిబిఐ విచారణకు సిద్దమన్న సుధీర్‌రెడ్డి వాఖ్యలపై మాట్లాడారు. దమ్ముంటే సిబిఐ విచారణ జరపాలని ప్రభుత్వానిక ఇలేఖ రాయాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలని డిమారేడ్ చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని, ఈ సారి ఫెయిల్ అయితే వచ్చేసారి ఎందుకు పాస్ కాకూడదనే పట్టుదలతో ముందుకు పోవాలని సూచించారు.

# అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

● ప్రైవేటు కాలేజీల కంటే గురుకులాల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటున్నారు. ఉత్తీర్ణతా శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సరం ఫలితాల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

**ఇంటర్ ఫలితాల్లో వివిధ గణాంకాలు**

మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోదు. వీరిలో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,65,478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,95,550 మంది పాసయ్యారు. వారిలో బాలికలు 71.57 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 55.60 శాతం పాసయ్యారు.

**గ్రేడుల వారీగా విద్యార్థుల వివరాలు**

ఏ గ్రేడ్ సాధించిన వారు మొదటి సంవత్సరంలో 1,75,505 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 1,91,698 మంది ఉన్నారు. అలాగే బి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 75,820 మంది కాగా ద్వితీయ సంవత్సరంలో 64,385 మంది ఉన్నారు. సి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 31,659 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 21,166 మంది ఉన్నారు. డి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 14,757 మంది ఉంటే ద్వితీయ సంవత్సరంలో 7784 మంది ఉన్నారు. కంపార్ట్‌మెంటల్‌లో 10,517 మంది పాసయ్యారు.

**యాజమాన్యాల వారీగా ఫలితాల వివరాలు..**

రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్‌ఫలితాల్లో ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 92 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 89 శాతం, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో 87 శాతం, మోడల్ స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో 66 శాతం, కేజీబీవీ జూనియర్ కాలేజీల్లో 77 శాతం, గిరిజన గురుకులాల్లో 84 శాతం, మైనారిటీ గురుకులాల్లో 83 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### గ్రూపుల వారీగా ఉత్తీర్ణత శాతం

మొదటి సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 2,07,752 | 1,57,773 | 75.94 |
| బైపీసీ | 1,00,336 | 64,358 | 64.14 |
| సీఈసీ | 98,600 | 37,449 | 37.98 |
| హెచ్ఈసీ | 11,294 | 3,408 | 30.18 |
| ఎంఈసీ | 14,674 | 8,927 | 60.84 |

### రెండవ సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 1,65,708 | 1,20,515 | 72.73 |
| బైపీసీ | 1,11,275 | 75,040 | 67.44 |
| సీఈసీ | 1,11,765 | 52,807 | 47.25 |
| హెచ్ఈసీ | 10,263 | 4,792 | 46.69 |
| ఎంఈసీ | 19,557 | 11,729 | 59.97 |

### అయిదేళ్లుగా ఇంటర్ ఫలితాల వివరాలు..

ఇంటర్(జనరల్) మొదటి సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 4,09,141 | 2,47,973 | 60.60 |
| 2020 | 4,31,358 | 2,63,463 | 61.07 |
| 2021 | 4,09,911 | 4,09,911 | 100 |
| 2022 | 4,14.380 | 2,68,763 | 64.85 |
| 2023 | 4,33,082 | 2,72,208 | 62.85 |

### ఇంటర్(జనరల్) ద్వితీయ సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 3,82,529 | 2,48,412 | 64.94 |
| 2020 | 3,74,492 | 2,60,703 | 69.61 |
| 2021 | 4,07,684 | 4,07,684 | 100 |
| 2022 | 3,92,258 | 2,69,431 | 68.68 |
| 2023 | 3,80,920 | 2,56,241 | 67.27 |



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

## జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఛైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడుగు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గూర్చి తెలియచేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషనడ్లు, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గూర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలనడు గూర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీఎండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

## జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్‌లు

దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటితో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు. 5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి కోరారు.

## జార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని సన్‌షైన్ అపార్ట్మెంట్లో వీ.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్ళాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

## సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం



పదవీకాలం మూడేళ్లు,

కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

## చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

మరో ఇద్దరికి కూడా నోటీసులు

15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీ దులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించి నట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

## ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్దానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్య క్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీని వాస్‌గౌడ్, విష్ణు వర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్ధన్, జెరు పాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

## నోటిఫికేషన్ తరువాతనే అడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి, నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ఇబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు.

## జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

సిఎం కెసిఆర్‌కు

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు.

నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 నప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 నప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. వారికి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. నలయతే ప్రొబేషన్‌ను యేడాది పెంచడ కోసం 2022 జూలై 17న తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా జిఓనెం.26 ద్వారా జరాఈ చేశారు. పొడగించిన గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందన్నారు. గ్రామపంచాయతీలలో 56 రకాల విధులను అప్పగించి, 10 నుంచి 12గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో 1500 మంది ఉద్యోగాలు వదిలేశారని, 44 మంది మృతి చెందారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాల తరువాత గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, కానీ నాలుగు సంవత్సరాలు కావోస్తున్నా ఆ దిశగా మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కు లేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రశ్నించారు. తక్షణమే వారిని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆరునెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలంటూ లేఖలో పేర్కొన్నారు.

## టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి భుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్‌దోస్ నిబా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యామలకోపేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్య మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్స్ సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.

గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాఫ్మీ బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు..
ఎంపిసిలో 465 మార్కులు
సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు..
బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్, CRN: నిట్ నెం.63/DCE(R)/EE-R/DEE-I/AEE/2022 తేది: 08.05.2023
గ్రామీణ ప్రాంతంలో నాన్‌ప్లాన్ క్రింద అయిదు రోడ్ పనులకు టెండర్లు కోరబడుతున్నవి. వివరాలు ఈ విధంగా: జిల్లా : రంగారెడ్డి: పనుల సంఖ్య: నాన్‌ప్లాన్ క్రింద 3 పనులు. జిల్లా: వికారాబాద్: నాన్‌ప్లాన్ క్రింద 2 పనులు. మొత్తం పనుల సంఖ్య: 5. 2) టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ http://www.eprocurement.telangana.gov.in 11.05.2023 నుండి చివరి తేది: 19.05.2023 సా.4.00గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరపున.
DIPR.No.316-DP/CL/Advt/1/2023-24 తేది: 09.05.2023

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ మరియు ఇండస్ట్రియల్ రీసెర్చి (CSIR)
అనుసంధాన్ భవన్, 2, రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001 ప్రకటన
నెం. 02/2023
డైరక్టర్ ఆఫ్ CSIR-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయోలజీ (CSIR-IICB), కోల్‌కటా పదవి కొరకు, లెవెల్ 15 యొక్క పే-మేట్రిక్స్ (రూ.1,82,200-2,24,100) ప్లస్ అలవెన్సులు, CSIR లో వర్తించే విధంగా అధికారయుత స్థానానికి CSIR దరఖాస్తులు/ నామినేషన్‌లు కోరుతోంది.
అర్హతా ప్రమాణాలు మరియు ఇతర నిబంధనలకు CSIR వెబ్‌సైట్ www.csir.res.in పై సవివరమైన/సంపూర్ణ ప్రకటన నెం.02/2023 దయచేసి చూడండి. దరఖాస్తులు/ నామినేషన్‌లు పూర్తి బయో-డేటా మరియు పబ్లికేషన్‌లు/పేటెంట్‌లు వగైరాల జాబితాతో సహా ఇ-మెయిల్ ద్వారా drc@csir.res.in వద్ద లేదా పోస్టు ద్వారా 31.05.2023న లేదా ముందుగా డైరక్టర్ రిక్రూట్‌మెంట్ సెల్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చి (CSIR) అనుసంధాన్ భవన్, 2, రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001కు పంపించవచ్చును.
CBC 36202/12/0003/2324

వార్త

ఖర్చుపెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా, పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిభేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలిక మేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టిగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు.బీచర్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



గాంధీజీ

## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం. దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం. కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం. ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది. అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు, ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం, మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది. కోర్టు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు, మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం. ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వు, రక్షిత అడవులు, చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంపాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంబించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసొం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసొం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం. ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది, పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విత్‌ఔట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌ఫ్రాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లేటివ్, సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపోయింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానాల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలన దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!

**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో బిజెపి భర్తృగా ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌ఎమ్మెల్యే పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చిరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. డజనుకుపైగా పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరినీ వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడి వివరాలప్రకారం దీపక్‌సింగ్ స్టేషన్‌కు వచ్చిరావడంతోనే తిట్టుపురాణం అందుకున్నాడని, అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తేలింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడిచేసి గాయపరిచారని అందుకుగాను పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన



తెలుపుతూ స్టేషన్‌వద్దప్రదర్శనకు దిగారు. ఈ నిరసనమధ్యలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదారల్ని బహిరంగంగానే తిడుతూ కనిపించారు. దీనితో పరిస్థితిచేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగాదూకుడుగా వచ్చి దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురినీ వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితిని చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులునమోదుచేసినట్లు తెలిపారు.

# ఐదేళ్లుగా సమస్యల్లోనే సిఎం కుర్చీ

## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు



**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికే పోటీపడుతున్నారని, ఇక రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకురాలు బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని అన్నారు. అంతేకాకుండా తాను పార్టీని ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెప్తూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలుదాడిచేసారు. అజ్మీర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్షయాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిపరంగా గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించేందుకు వచ్చిన మోడీకి స్వాగతం పలుకుతూనే రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించానని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవసతుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలిసిన జనతాదళ్ చీఫ్ తాజాగా ముంబయిలో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు.



శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోకలిసి మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌నుకలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారథ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలను ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుధ్యాలను కూడా ఈచర్చలతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకంగాపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెస్సేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యాయని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుకి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్వరినయినాసరే ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోప్రధానంగా ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారధిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదిపార్టీ నేత అఃలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.

# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిధి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ ఖాన్‌పై నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ అకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియంపై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది. అల్‌ఖాద్రీ ట్రస్ట్ భూములపై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరఫున న్యాయవాద బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను



విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులు కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉగ్రవాద వ్యతిరేక బృందం పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కాం`ణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలైపోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అక్కడే చికిత్సపొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఊఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్‌పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

## ● 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

## ● మాజీ సిఎం యెడియూరప్ప


**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తి స్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘ వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజా ర్టీతో గెలుస్తారని రాఘవేంద్ర చెప్పా రు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా ప్రకటించారు. వర్షం వచ్చే సూచన లున్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.



తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.

# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.



# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయులయ్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్



ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్లు గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.

# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:**ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్ రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరో సారి పోటీ చేయాలనుకుంటున్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్గరీ బర్గ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్



## రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం

### అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్

### అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్క్‌లా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజారవాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

## భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బబయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

## ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూత నంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లా డుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్ధమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

## మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

**మేడ్చల్ మే 9, ప్రభాతవార్త:** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్టం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటు న్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఎ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢీల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తిరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడనచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఎతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఎసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

## బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం

### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నా యి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయి పోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు.బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

## కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

### ● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పోరేట్ హాస్పిటల్‌క్లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెడ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూ ర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లుపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అగ్రహాం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చు తున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనం తరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతా నేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్దగా చదివి ఇంటర్మీడియట్ బైపీసి పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొ నడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇం టర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

## ఒఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం

### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఒఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఒఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఒఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్దపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఏ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఒఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఒఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఒఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఒఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఒఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్దులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్‌ఎండిఏ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నిఃల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

తెలంగాణ ఇంటర్-2023 ఫలితాల్లో

## నారాయణ విజయవిహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు 468 మార్కులు 7గురు విద్యార్థులు సాధించగా, అందులో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గమనార్హం. అలాగే 467 మార్కులు 96 మంది, 466 మార్కులు 269 మంది, 465 మార్కులు 439 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 437 అత్యుత్తమ మార్కులతో పాటు 436 మార్కులు 10 మంది, 435 మార్కులు 13 మంది కైవసం చేసుకున్నారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టాప్ మార్కు సాధించగా, 992 మార్కులు సాధించిన వారు 9 మంది,991 మార్కులు సాధించిన వారు 17 మంది,సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో1000 మార్కులకుగాను 991 మార్కులు ఒకరు సాధించగా, 990 మార్కులు ఆపైన సాధించిన వారు ఇద్దరు 989 మార్కులు ఆపైన సాధించిన వారు ఆరుగురు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్చువల్ ఓరియంటేషన్‌తో విద్యాబోధన చేయటం వల్లనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. తద్వారా తెలంగాణలోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్,సీనియర్ ఇంటర్‌లో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణితో విద్యార్థుల మేధో సంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకంగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా,నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యుత్తమ మార్కులే రేపటి జెఈఈ మెయిన్,అడ్వాన్స్‌డ్,నీట్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల తరఫున అభినందనలు తెలియజేశారు.

## గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్టు

### 48 గొర్రెలు, రూ.2.50లక్షల నగదు స్వాధీనం

**ఇబ్రహీంపట్నం, మే 9, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై ఈజీ మని కోసం గొర్రెలు,మేకలు దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్ కథనం ప్రకారం.. వండర్‌లా సమీపంలో టాటాఇండికా కారులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పారు.వారిని విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.షేక్ ఇక్బాల్(26),షేక్ జాఫర్(26)సయ్యద్ అహ్మద్(33),మహ్మద్ గౌస్(23),షేక్ అమీర్ (20) వీరందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మేకలు,గొర్రెలు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని నగదు,మేకలు,గొర్రెలను రికవరి చేసినందుకు గాను ఎసిపి సురేష్,హెడ్ కానిస్టేబుల్ గిరి,కానిస్టేబుల్ ప్రసాద్,శివప్రసాద్,ఉపేందర్‌రెడ్డి,వెంకన్నలకు రివార్డులను అందజేశారు.వారి సేవలను గుర్తించి అభినందించారు.

## ఇదేనా కిసాన్ సర్కార్ అంటే?

### నేడు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కేంద్రాల వద్ద వైఎస్సార్‌టిపి ధర్నాలు

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తడిసిన వడ్లు కొనాలని, కోతలు పెట్టవద్దని రైతులు కాళ్ళ వేళ్ల పడుతున్నారని, ఆయినా నీ గుండె కరగడం లేదా? కెసిఆర్ దొరా అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఇదేనా కిసాన్ సర్కార్ అంటూ ప్రశ్నించారు. ఎండనకా, వాననకా, రైతులు కొనుగోలు సెంటర్లలో పడిగాపులు కాస్తున్నారని, గడిల్లో దర్జాగా బతకడమా? పెద్ద రైతును అని చెప్పుకునే స్వయం ప్రకటిత మేధావికి అన్నారు. రైతుల బాధలు నేత్రెక్కడం లేదా అంటూ ప్రశ్నించారు. ఇంతైనా వరిదండి నిర్లక్ష్యపాలనకు నిరసనగా ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 29

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా పెరుగుతున్నాయి.మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 29 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,940పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4640 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,41,312మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,617 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 44 మంది కోలుకున్నారు. యాక్టీవ్ కేసుల సంఖ్య 212కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నా కూతురు భూములను ఎక్కడా కబ్జా చేయలేదు

### ● కావాలనే బదనాం చేస్తున్నారు: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తన కుమార్తె భూములను ఎక్కడా కూడా కబ్జా చేయలేదని, తనపేరిటనే ఉందని, కేవలం అగ్రిమెంట్ మార్చుకున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేర్యాల భూమి విషయంలో కావాలనే తనను బదనాం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ఉప్పల్ పీఎస్‌లో కూతురు తనపై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, హబ్సిగూడలోని స్వాగత్ గ్రాండ్ భవనం తన కుమార్తెపేరిటనే ఉందని, కిన్నెర గ్రాండ్ అని పేరు మారడంతో లీజు అగ్రిమెంట్ మాత్రమే మార్చుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో రాజకీయ ప్రత్యర్థులు తన కుమారైను అడ్డంపెట్టుకుని ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. చేర్యాలలో 1402 సర్వే నంబర్ పరిధిలో తన కుమార్తె పేరిట 12వందల గజాల స్థలం ఉందని దీనిపై కొంతమంది రాజకీయంచేసి కోర్టు, లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ సైతం ఇక్కడ ఎటువంటి కబ్జాలేదని అధికారిక ప్రకటన చేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. గతంలో ఎన్నికల సమయంలో కూడా తనపై అనేక కుట్రలు జరిగాయని, అయినా సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చి ఆశీర్వదించగా ప్రజలు భారీ మెజార్టీతో అక్కున చేర్చు కున్నారన్నారు. కుటుంబంలోని జరిగే విషయాలను ఇలా వేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.



### తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై కేసుపెట్టిన కుమార్తె

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ఆయన కూతురు తుల్జా భవానీరెడ్డి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు పెట్టారు. తన స్థలాన్ని తండ్రి కాజేశారని ఫిర్యాదు చేశారు. హబ్సిగూడలోని 159 గజాల కమర్షియల్ బిల్డింగ్ విషయంలో ఆమె ఫిర్యాదు చేశారు. నాచారం హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్‌కు తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అగ్రిమెంట్ చేసి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో ముత్తిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసినా ఉప్పల్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు.

## ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌కు ఆర్సీబి గడబిడ

### ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబి ఓటమి

**ముంబయి, మే 9:** ఐపిఎల్ 2023సీజన్‌లో 54వ మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఆసక్తికరంగా మారింది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఆరువికెట్ల తేడాతో 20 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించడంతో ముంబయి ఇండియన్స్ ఛాన్స్‌తీసుకుని నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఆరువికెట్ల నష్టానికి 199 పరుగులుచేసి ముంబయికి 200 పరుగుల లక్ష్యం విధించింది. కట్టుదిట్టంగా ఆడి పరుగులు బ్రేక్‌చేసిన ముంబయి ఇండియన్స్ 21 బాల్స్ ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది.



తొలుత బ్యాటింగ్ 199కే పరిమితం అయిన ఆర్సీబీ ముంబయి ఇన్నింగ్స్‌లో తమ బౌలింగ్ పేలవంగా చేసారు. భారీ టార్గెట్‌నుప్రత్యర్థి ముందుంచినా బౌలర్ల పేలవ ప్రదర్శన ఆర్సీబీకి ఓటమి ఖాయంచేసింది. సూర్యకుమార్ యాదవ్ 35 బంతుల్లో 83 పరుగులుచేసి రాణించాడు. ఆరుసిక్స్‌లు, ఏడుఫోర్లు తనఖాతాలో వేసుకున్నాడు. నెహాల్ వధేరా 33 బంతుల్లో 52పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో కలిపి అర్థసెంచరీతో మెరిసాడు. సిక్సర్‌తో వధేరా మ్యాచ్‌ను ముగించి విక్టరీనమోదుచేసాడు. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఇషాన్‌కిషన్ 21 బంతుల్లో 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 42 పరుగులుచేసి బోణీచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్‌వర్మ ఏడు పరుగేచేసి మరోసారి నిరాశపరిచాడు. ఇషాన్‌కిషన్‌క్రీజులో ఉన్నంతవరకూ రోహిత్ ప్రేక్షకపాత్రపోషించాడు. అయితే బౌలింగ్‌కు వచ్చిన హసరంగ ఒకేఓవర్‌లో ఇద్దరినీ ఔట్‌చేసి ఆర్సీబీకి బ్రేక్‌ఇచ్చాడు. అయితేక్రీజులోనికి వచ్చిన వధేరా సూర్యకుమార్‌యాదవ్ ఆర్సీబీ ఆశలపై నీళ్లుచల్లారు. వీరిద్దరూ వాంఖడేలో సిక్సర్ల వర్షంకురిపించారు. మూడో వికెట్‌కు ఏకంగా 140 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అనంతరం సూర్యకుమార్‌యాదవ్ ఔట్ అయాట్యడు. అయితే సిక్సర్‌బాదిన వధేరా తన అర్థసెంచరీతోపాటు మ్యాచ్‌నుసైతం ముగించేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 199 పరుగులుచేసింది. గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 33 బంతుల్లోఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 68 పరుగులుచేసాడు. ఫాఫ్‌డుప్లెసిస్ 41 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు మూడు సిక్స్‌లుకూడాసాధించాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ 18 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో ధాటిగా ఆడాడు. జేసన్ బెహ్రాండార్ఫ్ 3 వికెట్లుతీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ ఆరంభంలోనే వికెట్లను నష్టపోయింది. ఫామ్‌లో ఉన్న విరాట్‌కోహ్లి ఒకటి, అనూజ్‌రావత్ ఆరు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. దాంతో ఆర్సీబీ 16 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలోక్రీజులోకి వచ్చిన మాక్స్‌వెల్ మెరుపులు మెరిపించాడు. మరో ఎండ్‌లో ఉన్న డుప్లెసిస్‌తోకలిసి ఆర్సీబీ స్కోరు పరుగులు పెట్టించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 120 పరుగులు సోడించారు. సెంచరీచేసేలా కనిపించిన మ్యాక్స్‌వెల్ భారీ షాట్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. కాసేపటికే డుప్లెసిస్‌కూడా ఔట్ అయ్యాడు. చివరిలో కార్తీక్‌ధాటిగా ఆడటంతో ఆర్సీబీ 199 మార్కుచేరింది.

## త్వరలోనే రోబోటిక్స్ వినియోగంలో ఐదో స్థానానికి చేరుకోవాలి

### స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతన టెక్నాలజీలు అన్నింటిని అలవాటు చేసుకునే ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోబోటిక్స్ ఎకో సిస్టంను మెరుగుపరిచే లక్ష్యంతో మంగళవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను కెటిఆర్ టీ-హబ్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే చాలా సమస్యలను పరిష్కరించేందుకు రోబోటిక్స్ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిలో ఐటీ వినియోగం పెంచాలని, టెక్నాలజీని వాడాలని సూచించారు. రోబోటిక్స్ సాంకేతిత వేగంగా పెరుగుతోందని తెలిపారు. గత మూడు దశాబ్దాల్లో మూడు రెట్లు వాటి వినియోగం పెరిగిందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం రోబోటిక్స్ వినియోగంలో పదో స్థానంలో ఉందని గుర్తు చేశారు. త్వరలోనే ఐదో స్థానానికి చేరుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన మీర్జా రహమత్‌బేగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతనంగా హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మిర్జా రహమత్ బేగ్ మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, కార్వాన్ ఎమ్మెల్యే మొయినుద్దీన్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, టిఆరెసెల్పీ రమేశ్‌రెడ్డి, ఎంఐఎంఎల్పీ సెక్రటరీ షఫీ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. రహమత్ బేగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



కళా సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోరి సుబ్రహ్మణ్యశాస్త్రికి అందించిన దృశ్యం

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్

### బిజెపి, కాంగ్రెస్ గెలుపుపై బెట్టింగ్ జోరు, చేతులు మారుతున్న రూ.కోట్లు

### కర్ణాటక ఎన్నికల ఫలితాల తీరు తెలంగాణలో మరింత ప్రభావం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** కర్ణాటక ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి. బుధవారం పోలింగ్ జరగనుండగా, 13వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. మరోపక్క,కర్ణాటక ఎన్నికల ఫలితాలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ జరుగుతోంది. కాంగ్రెస్,బిజెపి గెలుపుపై హైదరాబాద్,కొంపల్లి,కూకట్‌పల్లి,గచ్చిబౌలి,భీమవరం తదితర ప్రాంతాల్లో జోరుగా బెట్టింగ్ కొనసాగుతోంది. కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 114 నుంచి 116 సీట్లు, బిజెపికి 80 నుంచి 82 సీట్లు వస్తాయని బెట్టింగ్‌లు కాస్తున్నారు. మొదట కాంగ్రెస్, ఆ తర్వాత బిజెపి,ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చునని బెట్టింగ్‌లు కడుతున్నారు. జెడీఎస్‌కు 21 సీట్ల నుంచి 23 సీట్ల వరకు వస్తాయని మొదటి నుంచి బెట్టింగ్ కడుతున్నారు. బుధవారం పోలింగ్ సరళిని బట్టి కూడా బెట్టింగ్ మారవచ్చునని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తప్పకుండా ఉండనుంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంపై ఉండనుంది. ఈ ఏడాదిలో చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ మరింత ఊపును అందుకోనుంది. ఇటీవలే ప్రియాంకగాంధీ సరూర్‌నగర్ స్టేడియంలో హైదరాబాద్ డిక్లరేషన్ కూడా ప్రకటించి వెళ్లారు.

బిజెపి కర్ణాటకలో ఫలితాలు ఎలా ఉన్న తెలంగాణను వదిలే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యూహ రచన చేసుకుంటోంది. కర్ణాటకలో ఒకసారి ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే రెండోసారి అదే పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం లేదు. ప్రస్తుతం అక్కడ బిజెపి అధికారంలో ఉండగా, ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ కర్ణాటకలో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో స్థానిక బిజెపి నేతల పనితీరును చూడకుండా తన ముఖం చేసి బిజెపికి ఓటు వేయాలన్న విధంగా ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని జనతాదళ్ ఎస్ పార్టీకి బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ కర్ణాటకకు వెళ్లి ప్రచారం చేయలేదు.

## కళాకారులకు ఆత్మీయులు కళా సుబ్బారావు

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 9, ప్రభాతవార్త:** రెండున్నర దశాబ్దాల క్రితం కళాసుబ్బారావు శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎందరో కళాకారులకు వేదిక ఇచ్చి ప్రోత్సహించి వారికి ఆత్మీయులుగా నేటికి గుర్తు చేసుకుంటున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కొనియాడారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన గానసభ నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు జయంతి సమావేశం ఆరంభమైంది. ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి హాజరై సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోటి సుబ్రహ్మణ్యశాస్త్రికి బహుకరించి ప్రసంగించారు. గానసభను జంటనగరాలలో కళావేదికగా రూపొందించి ప్రతిష్టను పెంచిన సుబ్బారావు సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముందు రత్నమాల శిష్యబృందం ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కార్యక్రమం జరిగింది.

## ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్‌తో నితీశ్ భేటీ

**భువనేశ్వర్, మే 9:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంగళవారం ఒడిషా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో భేటీ కావడం ఊహాగానాలకు తావిస్తోంది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసే కూటమిలోకి పట్నాయక్‌ను ఆహ్వానించేందుకే నితీశ్ వెళ్లినట్లుగా భావిస్తున్నారు. అయితే,వీరిద్దరి భేటీ అనంతరం నవీన్‌పట్నాయక్ మీడియాతో మాట్లాడుతూ అలాంటిదేమీ లేదన్నారు. తమ మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల గురించే ముచ్చటించామని నవీన్‌పట్నాయక్ అన్నారు. చాలాయేళ్లుగా తామిద్దరం మంచి మిత్రులమని ఆయన గుర్తు చేశారు. తమ మధ్య సంభాషణల్లో రాజకీయ పొత్తుల గురిం చిన ప్రస్తావన రాలేదన్నారు. నవీన్‌పట్నాయక్ మొదటినుంచీ కాంగ్రెస్, బిజెపికి సమదూరం పాటిస్తున్నారు. కేంద్రంలో ఎవరి ప్రభుత్వం ఉన్నా వారితో మైత్రీ సంబంధాలు కొనసాగించడం ఆనవాయితీగా చేస్తున్నారు. అయితే,నితీశ్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనతో చర్చించేందుకు నవీన్‌పట్నాయక్ ఆసక్తి చూపినట్లు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ ఉగ్రవాదుల కదలికలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. కొంత కాలంగా ఉగ్రవాద కదలికలు పెద్దగా లేని భాగ్య నగరంలో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ బలపడేందుకు పన్నిన కుట్రను కేంద్ర నిఘా వర్గాలు పసిగట్టడంతో ఐదుగురు ఉగ్రవాదులు దొ రికిపోయారు. ఒకవేళ కేంద్ర నిఘా వర్గాలకు దీనిపై సమాచారం అందడం ఆలస్యం అయివుంటే పరిస్థితి ఏమిటనే దానికి పోలీసులే సమాధానం చెప్పాలి. 2021 ఫిబ్ర వరిలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో ఉగ్రవాదులు జరిపిన బాంబుదాడిలో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లో వుండగా ఎన్ఐఎ అధికారులు పట్టుకోవ డం అప్పట్లో సంచలనం రేపింది. అంతకు ముందు రెండుసార్లు ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు హైదరాబాద్‌లో పట్టుకున్నారు. తాజాగా హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు టెర్రరిస్టులు హైదరాబాద్‌లో దొరికిపోవడం మరింత సంచలనం రేపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మావోయిస్టులను కట్టడి చే సేందుకు వున్న ఎస్ఐబిని, ఉగ్రవాదులను నిర్మూలించేందుకు వున్న కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ (సిఐ సెల్)ను బలోపేతం చేయడం తెలిసిందే. అయితే మావోయిస్టులను కట్టడి చేయడంలో విజయం సాధించిన పోలీసులు ఉగ్రవాదుల విషయంలో ఆశించినంతగా ఫలితాలు అందుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. హైదరాబాద్‌లో తల దాచు కుంటున్న ఉగ్రవాదుల గురించి ఇతర రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు వచ్చి అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు సమాచారం లేక పోవడం పెద్ద వెలితిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

హైదరాబాద్‌ను ఉగ్రవాదులు మరోసారి టార్గెట్ చేశారు. వాస్తవానికి ఉగ్రవాదుల హిట్‌లిస్టులో హైదరాబాద్ చాలాకాలం క్రితమే చేరిందనేది అందరికి తెలిసిందే. మ క్కా మసీదులో బాంబు పేలుడు తరువాత లుంబినీ పార్క్, గోకుల్ చాట్‌లలో సంభవించిన జంట పేలుళ్లు దేశ వ్యాప్తంగా సంచలనం రేపాయి. అంతకు ముందు పలు మార్లు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే పలు ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అనేక కుట్రలు వుండడం విశేషం. వీటిలో సికింద్రాబాద్ గణేష్ దేవాలయంతో పాటు మరికొన్ని చోట్ల ఉగ్రవాదులు ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు కుట్ర పన్నడం గమనార్హం. అయితే గడచిన దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు పెద్దగా లేకున్నా కొన్ని సందర్భాలలో వెలుగుచూస్తున్న ఉగ్రవాద కుట్రలు ప్రజల్లో భయాందోళనలు రేపుతు న్నాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఐసిస్ ఉగ్రవాదులు పలువురు పట్టుబడడం గురించి చెప్పుకోవాలి. ఎన్ఐఎ అధికారులు రెండుసార్లు ఐసిస్‌కు చెందిన ప లువురిని అరెస్టు చేశారు. వీరంతా బిహార్‌తో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వరుస పేలుళ్లకు కుట్రలు పన్నారు. దీంతో పాటు హైదరాబాద్‌లో యువతను

> **మొన్న ఐఎస్ఐ, నిన్న ఐసిస్, పిఎఫ్ఐ,**
> **నేడు హెచ్‌యుటి టెర్రరిస్టుల కదలికలు**
> **పొరుగు రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు**
> **అరెస్టు చేస్తే తప్ప ఇక్కడి పోలీసులకు అందని సమాచారం**

ఐసిస్‌లో చే ర్పించేందుకు వ్యూహాలు రచించారు. ఈ క్రమంలో అన్య మతస్తులు కూడా కొందరు ఐసిస్‌లో చేరారు. ఈ కుట్రలను ఎన్ఐఎ అధికారులు ఛేదించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇక ఇదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు యువకులు ఐసిస్‌లో చేరి సిరియా అంతర్యుద్ధంలో పాల్గొని మృత్యువాత పడ్డారు. హైదరాబాద్ నుం చి ఐసిస్‌లో చేరిన కొందరి జాడ ఇప్పటి వరకు తెలియరాలేదు. అయితే ఐసిస్ కార్యకలాపాలపై ఎన్ఐఎ కఠినంగా వుండడంతో ఆ సంస్థ కార్యకలాపాలు ప్రస్తుతం పెద్ద గా లేవనే చెప్పాలి. ఐసిస్ ఉగ్రవాదుల కార్యకలాపాలను నియంత్రించడంలో ఎన్ఐఎ అధికారులదే ప్రధాన పాత్రగా చెప్పాలి. దీని తరువాత 2021 ఫిబ్రవరి నెలలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో జరిగిన పేలుడులో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఏడాదిపాటు వస్త్రాల వ్యాపారుల ముసుగులో వుండడం సంచలనం రేపింది. వీరి ని అక్కడి పోలీసులు అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు కనీసం సమాచారం కూడా లేక పోవడం మరో వెలితిగా చెప్పాలి. దర్భంగా పేలుడు రెండేళ్ల క్రితం దేశ వా ్యప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీని తరువాత నిజామాబాద్‌లో వెలుగు చూసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) ఉగ్రవాద కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో సంచలనం రేపాయి ఈ సంస్థ కార్యకలాపాల గురించి బిజెపి నాయకులు చెప్పే వరకు పోలీసులకు తెలియక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. చివరకు బిజెపి నాయకులు దీనిపై ఆందోళనకు దిగి కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశాక కానీ ఇక్క డి పోలీసులు ఆ సంస్థ ఉగ్రవాదులపై చర్యలు తీసుకోలేక పోయారు. ఈ సంస్థకు కాశ్మీర్‌తో పాటు పలు రాష్ట్రాలలో వున్న ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని తేలడంతో దీనిపై విచారణకు ఎన్ఐఎ రంగంలో దిగింది. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ హైదరాబాద్‌లో వేళ్లానుకునేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థ ఐసిస్ తరహాలో ప్ర పంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది.

పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లోనూ ఈ సంస్థ బలంగా వుంది. ఈ క్రమంలోనే భారత్ లో బలపడేందుకు హెచ్‌యుటి ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు హైదరాబాద్‌లో వివిధ రంగాల్లో మకాంవేసి అమాయకులను ఉ గ్రవాదం ఉచ్చులో లాగేందుకు కుట్రలు పన్నసాగారు. పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల్లో మహమ్మద్ సలీం అనే వైద్యుడు ఒక వైద్య కళాశాలలో కీలక విభాగానికి హెచ్‌ఓ డిగా వుండడం విశేషం. అబ్దుల్ రెహమాన్ అనే మరో ఉగ్రవాది మరో బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా షేక్ జునైద్ అనే ఇంకో ఉగ్రవాది పాతబస్తీలో డెంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. వీరితో పాటు దొరికిన మరో ఇద్దరు ఉగ్రవాదులు దినసరి కూలీలు. కాగా హెచ్‌యుటి కుట్రలను కేంద్ర నిఘా వర్గాలు సకాలంలో గుర్తించడంతో పెద్ద ము ప్పు తప్పిందని చెప్పాలి. రాష్ట్రంలో మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానుండడంతో ఈ సమయంలో ఉగ్రవాదుల కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. హె చ్‌యుటి ఉగ్రవాదులను పట్టుకోవడంలో తెలంగాణ పోలీసులతో పాటు మధ్యప్రదేశ్ పోలీసులు కూడా పాల్గొన్నా వీరి గురించి సమాచారం సేకరించిన కేంద్ర నిఘా వ ర్గాలకే ఇందులో కీలక పాత్రగా చెప్పాలి. మొత్తానికి హైదరాబాద్‌లో వెలుగు చూసిన మరో ఉగ్ర కుట్ర కేసులో రాష్ట్ర పోలీసు యంత్రాంగం పాత్ర కన్నా కేంద్ర నిఘా వ ర్గాలకే పెద్ద పీటగా మారింది. తాజా ఘటన నేపథ్యంలో ఉగ్రవాదుల విషయంలో సిఐ సెల్ మరిం అప్రమత్తం కావాల్సి న అవసరం వుందని చెప్పాల్సి వుంది.

## ఇద్దరి పిల్లలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

### భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సత్తుపల్లి, మే 9, ప్రభాత వార్త:** ఇద్దరు చిన్నారులతో ఓ తల్లి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. సత్తుపల్లి సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి. రాము తెలిపిన వివరాల ప్రకారం .... సత్తుపల్లి పట్టణంలోనే ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పాటిబండ్ల ప్రశాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అమెరికాలో విధులు నిర్వహిస్తూ స్థిరపడ్డారు. దాదాపు 12 సంవత్సరాల క్రితం దమ్మపేట గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య దంపతుల కుమార్తె మృధుల (38) ను ప్రశాంత్‌తో వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు పిల్లలు. ప్రజ్వాన్ (8), మహన్ (5) కలరు. గత ఏడు సంవత్సరాల క్రితం అమెరికా నుంచి హైదరాబాదు వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ అమెరికాలోవిధులు నిర్వహించే టప్పుడు సంపాధించిన ఆస్తులను ప్రశాంత్ బెట్టింగ్,, షేర్ మార్కెటింగ్, ఆన్‌లైన్ కాయిన్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆ ఆస్తులను క్రమంగా మొత్తం కాజేసిట్లు పోలీసులు తెలిపారు. ఇది కాకుండా వివాహ సమయంలో తల్లిదండ్రులు మృధులకు ఇచ్చిన బంగారాన్ని సైతం ఆరు నెలల క్రితం రూ. 6.50 లక్షలకు అమ్మి కాజేసినట్లు మృతురాలి హ్యాండ్ బాగ్‌లో లభ్యమైన రసీదులను బట్టి పోలీసులకు ఆధారాలు దొరికాయి. ఇదే కాకుండా అత్తమామలు దమ్మపేటలో ఇచ్చిన ఏడున్నర ఎకరాల భూమిని సైతం మృధుల పేరున రాసిచ్చారు. ఇట్టి భూమిని కూడా అమ్మమని భార్య మృధులను ప్రశాంత్ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆమె పేపర్‌లో రాసి ఉంచిన చిట్టీ పోలీసులకు దొరికింది. రాత్రి 10. గంటల సమయంలో తన పిల్లలను ఇద్దరిని తీసుకొని పట్టణ శివారులో ఉన్న తామర చెరువు వద్దకు వెళ్లి తన దగ్గర ఉన్న సెల్‌ఫోన్, హ్యాండ్ బ్యాగ్‌ను చెరువు కట్టపై ఉంచి పెద్ద పిల్లాడు తన చున్నీతో కట్టుకొని, చిన్న పిల్లవాడు మహన్‌ను చంకలో వేసుకొని తామర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు వేగవంతంగా ధర్యాప్తు చేయడంతో మంగళవారం ఉదయం తామర చెరువలో శవాలు పైకి రావడంతో మృత దేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాలను బంధవులకు అప్పగించారు. మృతురాలి తండ్రి అడపా కృష్ణ ఫిర్యాదు మేరకు సీఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి .రాము కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు.

# నందమూరి బాలకృష్ణ మూవీలో అర్జున్ రాంపాల్....



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మాస్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఎన్‌బికె 108లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించనున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందు తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఇపుడు ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ లెజెండ్ చిత్రంలోని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహం ముందు కాదు. అనే పాపులర్ డైలాగ్ చెప్పారు.. ఇందులో అర్జున్ రాంపాల్ అనిల్‌రావిపూడి మధ్య సంభాషణ కూడ ఉంది.. అర్జున్ రాంపాల్ ఈసినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లోసినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యా రు. బాలకృష్ణ, అర్జున్ రాంపాల్ లను కలిసి తెరపై చూడటం ఆసక్తికరంగా ఉండబోతోంది.. ఉగాది సందర్భంగా బాలకృష్ణ నురెండు డిఫరెంట్ లుక్‌లో ప్రజెంట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్‌బికె 108కి థమన్ సంగీతం అందిస్తున్నారు. విజయదశమి కానుకగా థియేట్రికల్ విడుదల కానుంది.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంయూనివర్సిటీ.. ఈచిత్రంసెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 26న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్రాన్ని ప్రదర్శించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణగారు, శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీచైర్మన్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ . ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, తెలుగు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వారణాసి, తెలుగు ఫిలింజర్నలిస్టు అసోసియేషన జనరల్ సెక్రటరీ వైజె రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీనివాస్ మాట్లాడుతూచరిత్రలో జరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నవి చాలా గుర్తుకువస్తాయని, విద్య, వైద్య రంగంలో ఉన్న సమస్యలను కళ్లకు కట్టినట్టు సినిమాగా తీశారన్నారు. మన వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, కానీ మనం వ్యతిరేకించలేకపోతున్నామని అన్నారు. నారాయణమూర్తిలాంటి వారు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరని అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధించాలని అన్నారు.. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, పేపర్ లీకేజ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు యావత్‌భారతదేశంలో చాలా దారుణంగా జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోకూడజరిగాయని అన్నారు. మరి నిరుద్యోగులు ఏమైపోవాలన్నారు. విద్య, వైద్యం రెండు జాతీయం చేయాలని అనిచెప్పేది నా యూనివర్సిటీ సినిమా అన్నారు. లీకేజీల సమస్యలను జాతీయ సమస్యగా పరిగణించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. ఈనెల26న ఈచిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.



# తేజ దర్శకత్వంలో 'అహింస'


వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై చాలా క్యూరి యాసిటీని పెంచాయి.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో అభిరామ్‌లుక్ ఆకట్టుకుంది.. ఈచిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు..



# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలు



నేషనల్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్‌భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. 1930-40 నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. .ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్‌పై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీష్ తదితరులు నటిస్తునానరు.. భారీ తారాగణం అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే స్టన్నింగ్ మేకింగ్ విజువల్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.. తాజాగా మేకర్స్ అప్‌డేట్‌తో వచ్చారు. ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ టైంను ప్రకటించారు.. ఫస్ట్‌లుక్ జూన్‌లో, టీజర్‌ను జూలైలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా విడుదలచేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోచేతిలో పెద్దగన్ పట్టుకుని యుద్ధభూమిలో నడుస్తూ వెళ్లటం టెర్రిఫిక్‌గా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




# సుధీర్‌బాబు 'హరోం హర'

సుధీర్ బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి(శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిస్తున్నారు. కాగా సుధీర్‌బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.. రేడియోలో వాతావరణం రిపోర్ట్‌తోవీడియో



ప్రారంభమవుతుంది.. కొంతమంది వ్యక్తులుతమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు.. అతని ముఖరం కన్పించనప్పటికీ సుధీర్‌బాబు కుర్చీల కూర్చొని చేతిలోతుపాకీ పట్టుకుని కన్పిస్తారు. చివరగా అతని తుపాకీ నుంచి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల అవుతుంది. ఇందులోసుధీర్‌బాబు కుప్పం యాసలో అదరగొట్టారు.. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది.. సుధీర్‌బాబు సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్‌తో నిండిఉంది.. సినిమాపై ఆసక్తినిమరింత పెంచింది. హరోం హర.. కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ పాన్‌ఇండియా విడుదల కానుంది.

# 'అంతం కాదిది ఆరంభం'

క్రసెంట్ సినిమాస్ ,కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా కొత్త దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్ ,సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.తాజాగా ఈచిత్రం మోషన్‌పోస్టర్‌ను దర్శకుడు దశరథ్‌ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ఈసినిమా తెరకెక్కిందన్నారు.. అమ్మాయిలను ట్రాప్ చేసి, వాళ్ల నగ్న వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్‌చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు అనేది ఈచిత్రం కథ అన్నారు. ఇపుడు సమాజంలో జరుగుతునన కరెంట్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని తీశారని అన్నారు. సిరాజ్‌తో చాలా కాలం మంచి పరిచయం ఉందని,టైటిల్ బాగుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. నిర్మాతసిరాజ్ మాట్లాడుతూ, సూపర్‌స్టార్‌కృష్ణగారి మీద అభిమానంతో మా సినిమాకు ఈ టైటిల్ పెట్టామన్నారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశామన్నారు.. మహిళపై అత్యాచారాలకి పాల్పడే వారికి ఈ చిత్రం ఓ మెసేజ్ ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నవాస్తవ సంఘటనల ఆధారంగా హీరో కం దర్శకుడు ఇషాన్ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తామ న్నారు. సంగీత దర్శకుడు వినోద్‌యాజమాన్య, లిరిక్ రైటర్ రాంబాబు, గోసాల, హీరోయిన్లు శక్తి మహేంద్రా,



నిష్మా, షేర్‌స్టూడియో అధినేత దేవీప్రసాద్, గీతాసింగ్, ఖాదర్ గౌరీ, వైష్ణవి నాగమధు తదితరులు పాల్గొన్నారు.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ...కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత శ్రీనివాస చిట్టూరి మీడియాతో మాట్లాడారు.**

**అందరూ మన దర్శకుల వైపు చూస్తుంటే మీరు బ్యాక్‌టు బ్యాక్ ఇద్దరుతమిళ దర్శకులను ఇక్కడకు తీసుకొచ్చారు?**

మన దర్శకులు కూడ బాగా బిజీగా ఉన్నారు కదా.. అందరికీ రెండు మూడు సినిమాలు ఉన్నాయి.. గ్యాంబ్లర్ సినిమా నుంచి వెంకట్ ప్రభుతో సినిమాచేయాలని అనుకున్నారు.. తన స్క్రీన్‌ప్లే ఆలోచించే విధానం నాకు చాలా ఇష్టం.. ఎంత పెద్ద సీరియస్ ఇష్యూని కూడ మంచి స్క్రీన్‌ప్లేలోఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్పగలరు.



# నాగార్జునగారికి 'శివ' ఎలాగో.. చైతుకు 'కస్టడీ' అలా..

**ఒక నిర్మాతగా ఇందులో మీకు ఆకర్షించిన అంశాలు ఏంటి?**

కథ, మంచి స్క్రీన్‌ప్లే ,తెలుగు ప్రేక్షకులకు నచ్చే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సీరియస్‌కథ ఉంటుంది.. సీరియస్‌లో కూడ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. ఈ రెండింటినీ దర్శకుడు మిక్స్ చేసిన విధానం నాకు బాగా నచ్చింది.. తెలుగు ఎమోషన్స్‌తోఒక హాలీవుడ్ సినిమాచూసిన అనుభూతి కలుగుతుంది.

**తెలుగులోఎక్కువగా కమర్షియల్‌ని ఇష్టపడతారు. తమిళ్‌లో 'రా' సెన్సిబిలిటీ వేరుగా ఉంటుంది.. ఈ రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేశారు?**

మీరు చెబుతున్న రా, సెన్సిబుల్, కమర్షియల్ అన్నీ ఇందులో ఉంటాయి.

**రెండు భాషల్లో వేర్వేరు నటులు కన్పిస్తారా?**

తెలుగులో వెన్నెల కిశోర్‌గారు ఉన్నారు.. ఆ పాత్రని తమిళ్‌లోప్రేమ్‌జీ చేశారు. ఆ ఒక్కపాత్రలోమార్పు ఉంటుంది. మిగిలినవి యాజిటీజ్.

**కస్టడీ కథలోపోలీసు వ్యవస్థ గురించి ఉంటుందా?**

ఇది నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ కథ. రూరల్ పోలీసుస్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్ కథ. యాక్షన్‌తోపాటు ఫ్యామిలీఎమోషన్స్ ఉంటాయి

**ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టటానికి గల కారణం?**

ఇది 90లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం ఇళయరాజాగారు ఉంటే బావుంటుందని ఆయన్ని తీసుకోవటం జరిగింది.. కథ వినగానే ఇళయరాజాగారు, యువన్‌మేం చేస్తామని ముందుకు రావటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీ సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టటానికి గల కారణం?**

ప్రత్యేకంగా అలా ఏమీ లేదండి. .కథకు తగ్గట్టుగా కుదిరాయి.. ఈసారి మాత్రం చక్కని తెలుగు టైటిల్‌తోవస్తున్నాం.

**కస్టడీ ఎన్ని థియేటర్లలో విడుదల కానుది?**

తెలుగులో నాగచైతన్య గారి కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేటర్లలోరిలీజ్ అవుతుంది. తమిళనాడులో 200 థియేటర ్సకు పైగా విడుదల కాబోతోంది.

**అవుట్ పుట్ చూశాక ఏ స్థాయి సినిమా అవుతుందని భావిస్తున్నారు?**

చైతన్యగారి కెరీర్‌లోనే హయ్యస్ట్ ఫిల్మ్‌అవుతుంది.. నాగార్జునగారి కెరీర్‌లో 'శివ' ఎలా గుర్తుండిపోయిందో నాగచైతన్య కెరీర్‌లోకస్టడీ అలా గుర్తుండిపోతుంది.. శివ సినిమానే కాదు అందులో పాత్రలుఎలా గుర్తుండిపోతాయో కస్టడీలోని అరవింద్‌స్వామి, శరత్‌కుమార్, ప్రియమణి పాత్రలు గుర్తుండిపోతాయి.. ప్రతి పాత్ర యూనిక్‌గా ఉంటుంది.

**కస్టడీ 2 ఉంటుందా?**

కచ్చితంగా ఉంటుంది.. సక్సెస్ అవుతుందనే నమ్మకంతో చెబుతున్నాను.

**రామ్-బోయపాటి సినిమా గురించి చెప్పండి?**

షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది.. రామ్‌గారి బర్త్‌డేకి టీజర్‌ను విడుదల చేస్తాం.

**నాగార్జున సినిమా సంగతులు?**

జూన్ నుంచి షూటింగ్ ఉంటుంది.. పూర్తివివరాలు త్వరలో చెబుతాం.. అలాగే నాగచైతన్యతో మరోసినిమా చేయాలి

# 'భువన విజయమ్' యూనిక్ కంటెంట్

సునీల్ శ్రీనివాస్‌రెడ్డి,వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్ వివస్నె నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి... మే 12న ఈచిత్రం విడుదల కాబో



తోంది.. ఈనేపథ్యంలోచిత్ర యూనిట్‌ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు యలమంద చరణ్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రయాణంలో నాతోనడిచిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. రాయలవారు భువన విజయ చక్రవర్తి మా చిత్రానికి మాత్రం మా నిర్మాతే అసలైన చక్రవర్తి అన్నారు. ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. నా మొదటి చిత్రానికే గొప్ప నటీనటులతో కలిసి పనిచేసే అదృష్టం నాకు దక్కిందన్నారు. ఈవిషయంలోమా నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం కోసం అద్భుతమైన సెట్ వేయటం జరిగిందన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషి గుర్తింపు కోరుకుంటాడని,ఆ గుర్తింపు గెలుపుతోనే వస్తుందన్నారు. ప్రతి మనిషి గెలుపు కోసమే పరిగెడతాడని, అయితే భువన విజయమ్ ఓడి గెలిచినవాడి కథఅన్నారు. గెలిచిన వాళ్లు ఓడిపోయిన వాళ్లని గెలిపించిన కథ అన్నారు. అదే ఈ భువన విజయమ్ అన్నారు.. ఇందులో కామెడీ, ఫాంటసీ, థ్రిల్స్ అన్నీ ఉంటాయన్నారు. అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలోధనరాజ్, పృధ్వీ, తదితరులుమాట్లాడారు.

# పంజా వైష్ణవ్‌తేజ్ మూవీలో అపర్ణాదాస్

స్టన్ ప్రకాశన్, మనోహరం, బీస్ట్‌వంటి సినిమాలతో మలయాళ, తమిళ సినీ పరిశ్రమల్లో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి అపర్ణా దాస్ పివిటి 04 చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోది.. ఎంతో ప్రతిభ గల ఈ నటిని తెలుగుప్రేక్షకులకు పరిచయం చేస్తుండ టం పట్ల యూనిట్‌ఉత్సాహంగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో ఎస్. నాగవంశీ, ఎస్ సాయిసౌజనయ ఈచిత్రాన్ని నిర్మిస్తు పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల ,జోజుజార్జ్ ప్రధాన పాత్రలు పోషి స్తు న్నారు. ఈచిత్రంతో శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడి గా పరిచ యం అవుతున్నారు. పంజా వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లోనాలుగో చిత్రం గా రూపొందుతున్న పివిటి04లో అపర్ణా దాస్ వజ్రా కాళేశ్వరి దేవి పాత్రను పోషిస్తున్నారు.. సినిమాకు ఎంతో కీలక మైన పాత్రలో నటిస్తున్న అపర్ణ తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో పాత్రకు న్యాయం చేస్తుందని యూనిట్ విశ్వసిస్తోంది.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా యూనిట్ పక్కా ప్రణాళికతో ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.. అపర్ణ ఇటీవల తమిళంలో నటించిన దాదా ప్రేక్షకు లను మెప్పించ టంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. త్వరలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది..



# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..



కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన **సామళ్ల శ్వేత..** ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబా వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలులుసుకుందాం..

మాది సిద్ధిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ అదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్ల తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్ని కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం. వారి సమస్యలు వారే పరిష్కరించుకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్లు ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑



# పండ్లలో రారాజు మామిడి..



వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.

- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంట నొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑

# ముడిలో పూ మాలలు !








'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్ధభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.











# వీటితో అలసట దూరం..



కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.

**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధాన్యం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.

**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందచుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.

**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్



**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం-స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు-అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑

# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్తుంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం, అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

- ఒక సోదరి, చిత్తూరు

జవాబు: అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పధం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదను కునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది. ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑



# శక్తి నొసగుమా..

**ఆధ్యాత్మికం**



శ్రీమతి **బాపత్** సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే. ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహమునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది.



సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ సాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగానైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీస్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు.

**బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!**

- యం.పి.సాయినాథ్



## డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైనప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేదు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోసించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్ కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాదించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఓమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.

## కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

### సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హాక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నో జట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హాక్ మాత్రం వదిలేలాలేదు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హాక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హాక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హాక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హాక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



## రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్‌ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ప్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.




## ఆస్కార్ విజేతలతో ధోనీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విస్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను ధోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీనెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్‌యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కె తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.


## ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు అందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

# సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచిపెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది. మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

## గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమాన యాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశించింది.




ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

## టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!

**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్‌ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చిపెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్‌ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

## ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

## చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది. టెర్రీ డాలీ నియామకంపై




వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డొప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.